# హోమియోపతి



ఎన్నేళ్లు తిన్నా తరగనంత ఆస్తి వదున్నది. అందువల్ల ధనిక వితంతువు మార్ఫా వైద్యవృత్తి చేపట్టిందంటే... డబ్బు సంపాదనకు కానేకాదు. మానవసేవే మాధవసేవ. నలుగురికీ చాతనైన సాయం చెయ్యటానికి మార్ఫా పదేళ్లుగా హోమియోపతీ ప్రాక్టీసు చేస్తున్నది.

ఒక మంగళవారం...

మందులపెట్టె పెట్టుకుని డిస్పెన్సరీలో కూర్చున్నది మార్ఫా. గోడలమీద హోమియోపతికి ఆద్యులైన మహాపురుషుల చిత్రాలూ, వైద్యంలో మార్ఫాకు వున్న ప్రావీణ్యం గురించి సీనియర్ ప్రాక్టిషనర్లు యిచ్చిన సర్టిఫికేట్లూ, అల్లోపతిని విడనాడి హోమియోపతి మాత్రమే వాడాలని తనకు ఉపదేశించిన మరో మహనీయుని ఫోటో కూడా వేళ్లాడుతున్నాయి.

పేషెంట్లు వెయిటింగ్ రూంలో కూర్చున్నారు. వాళ్ల కాళ్లకు జతలు లేవు. బూట్ల వాసన కన్సల్టింగ్ రూంలోకి వస్తే మందుల ప్రభావం తగ్గిపోతుంది మరి.

మార్ఫా అప్పటికి పదిమంది పేషెంట్లను చూసింది.

"నెక్ట్స్..."

పొరుగువీధిలో వుండే మధ్యవయస్కుడొకడు వచ్చాడు. బతికి చెడిన వాడిలాగున్నాడు.

"ఎలాగుందిప్పుడు?"

"తల్లీ. ఏం చెప్పమంటావు. నా కీళ్ల నొప్పుల్తో నేను నరకం చూశానమ్మా. నువ్వు నమ్మవు. అబ్బో. భరించలేని బాధ. కూర్చోలేను. నిల్చోలేను. కిందమోపితే చాలు కాళ్లు వటవటమని విరిగిపోతాయేమో ననిపించేది. ఇలాంటి కష్టం శత్రువులక్కూడా వద్దురా భగవంతుడా. ఎంతమంది దేవుళ్లకు మొక్కుకున్నాను. మా యింటిదైతే వ్రతాలు చేసింది. నోములు నోచింది. నేను మళ్లీ నడవగలిగితే తలనీలాలిస్తానని కూడా అనుకున్నదట"

"చాలా సంతోషం. మందులు బాగా పనిచేస్తున్నాయన్నమాట. గత మంగళవారమే గదూ నువ్వు మందు తీసుకున్నావు" అంది మార్ఫా డైరీ రెఫర్ చేస్తూ.

"అవును తల్లీ. ఈ కీళ్ల నొప్పులు ఎనిమిదేళ్లనుంచీ నన్ను పీడించాయి. ఈబాధ నుంచి యిన్నేళ్లుగా నాకు క్షణం విరామం లేదనుకో. ఎంతమంది డాక్టర్లకు చూపించానో! పెద్దడాక్టర్లు, విలాయితీ డాక్టర్లు. పట్నం గూడా పోయాను. ఆస్పత్రుల్లో వేలకు వేలు తగలేశాను. నా ఆస్తంతా నా చికిత్సకే హరించుకుపోయె. చివరికేమైంది? ఆ ఇంగ్లీషు మందులు తినితినీ శరీరం మరింత కుళ్లిపోయింది. ఇంగ్లీషు మందులంటే ఏమిటనుకున్నావు? విషం. ఈ అల్లోపతీ వాళ్లకు కావలసింది చికిత్స చెయ్యటం కాదమ్మా. డబ్బు. డబ్బు గుంజటం. పేషంటేమయితే వాళ్లకేం. వాళ్ల ఫీజు వాళ్లకు వస్తే చాలు. ఎన్ని మందుల్లో, ఎన్ని ఇంజక్షనుల్లో. చివరికి ఏ దైవం నాకు జ్ఞానోదయం కలిగించాడో కాని మొన్న మంగళవారం నీ దగ్గరకు వచ్చాను. నువ్వేమో సన్నటి యిసుకలాంటి తెల్లటి శక్కర మాత్తర్లిచ్చావు. ఏమనుకోవద్దు తల్లీ. మొదట వాటిని చూస్తే నాకు నవ్వొచ్చింది. ఈ శక్కర మాత్తర్లా ముదిరిన నా రోగం తగ్గించేవి! అమ్మా, నా అజ్ఞానానికి, అహంకారానికి చెంపలేసుకుంటున్నాను.

ఇంటికెళ్లి ఒకే ఒక్క డోసు వేసుకున్నాను. అంతే. అరగంటలో దేవుడి ముందర మోకరిల్లగలిగాను. ఈ వింత చూసి మాఇంటిది నోరెళ్లబెట్టింది. అమ్మా, నువ్వు నాపాలిటి ధన్వంతరివి. నీకు చేతులెత్తి దండం పెడుతున్నాను తల్లో!"

కృతజ్ఞతతో, ఆనందంతో కన్నీళ్లుబికాయి అతడికి.

"కృతజ్ఞతలు చెప్పాల్సింది నాకు కాదు. వాళ్లకు. ఎనిమిదేళ్ల నీ కీళ్ల నొప్పులు మూడుడోసుల్తో మాయమయ్యాయంటే అది హోమియోపతి మాత్రమే చెయ్యగలిగిన మిరకిల్."

"అవును తల్లీ. నువ్వు చెప్పినట్టే మొదటిడోసు ఆరోజు డిన్నరుకు ముందు, రెండోది మరుసటి ఉదయం, మూడోది ఆ తెల్లారి. అంతే మంత్రం వేసినట్టుగా



పోయిందనుకో నొప్పి. అమ్మా, నీకు తెలియదు. పోయిననెలలో మాస్కోలో నా కొడుక్కి రాశాను. 'మంచం పట్టానురా వాయనా. ఎన్నాళ్లుంటానో తెలియదు. ఒకసారి వచ్చి చూసిపో' అని. అమ్మా, యిప్పుడు నాకు మాస్కోదాకా నడిచి వెళ్లగలిగినంత బలం వచ్చింది. నీ మందుల పుణ్యమా అని నేను మరో వందేళ్లు బతకగలను. నువ్వు నాకు పునర్జన్మ నిచ్చావు. తల్లీ, ఆరోగ్యమైతే వచ్చింది గాని యిన్నాళ్లు చికిత్స కోసం నా ఆస్తంతా హరించుకుపోయిందని చెప్పానా. తిండికే లేనప్పుడు ఆరోగ్యం మాత్రం ఎందుకు? కాయకష్టం నాకేమీ కొత్తకాదు. వంట రావాలంటే నారు వెయ్యాలా? నారు కొనటానికి డబ్బేది?"

"సర్లే. నీలాంటి వాళ్లకు సహాయం చెయ్యడం నాకు సంతోషమే. నేనేం ఆస్తంతా కట్టుకుపోతానా! నారు నేనిస్తాలే. నాటుకో?" అన్నది మార్వా.

"అమ్మా. నువ్వు ధన్వంతరివే కాదు. మా యిలవేలుపువి కూడా. ఈ రోజుల్లో వ్యవసాయం ఏమాత్రం లాభసాటిగా వుందో నీకు తెలియందేమీ కాదు. పేరుకే రైతులం. కాని బతుకు కూలీలకన్నా అధ్వాన్నంగా ఉంది. కొనబోతే కొరివి. అమ్మబోతే అడివి. ఇంటికప్పు పాడైపోయింది. వాన కురిసిందంటే యిల్లంతా నీటి మడుగే"

"అలాగా. కొత్త పెంకు యిస్తాలే. కప్పుకో" అంది మార్వా. ఆమెది చాలా జాలిగుండె అని అందరికీ తెలుసు. జాలిగా అడిగితే చాలు, ఆమె వాళ్లకు పాడిఆవులూ, మేకలూ, పిల్లల్ని స్కూళ్లలో చేర్పించటానికి రెకమెండేషన్ లెటర్లూ కూడా యిస్తుంది.

"ఈ ఊళ్లో వెలసిన దేవత నువ్వు. ఏడేడు తరాలు నిన్నే కొలుచుకుంటానమ్మా"

అతడు వెళ్లిపోతుంటే, జేబులోనుండి ఓ ఎర్ర కాగితపు పొట్లం కిందపడింది.

**రష్యన్ మూలం: చెహోవ్**

**తెలుగు గొంతు: కరుణారుణ**

దానంచేసిన కొద్దీ పొగడ్తలు పెరిగిపోతూనే వుంటాయి.

పేషెంట్లు వెళ్లిపోయిన తర్వాత గోడలమీది మహాపురుషుల చిత్రపటాలను మార్వా కృతజ్ఞతగా, ఆర్ద్ర నయనాలతో చూసింది. చిన్న చిన్న మాత్రలున్న ఈ మందులసీసాలు. ఇవే కదా మానవజాతి ఆరోగ్యాన్ని పునరుద్ధరించేవి.

డిస్పెన్సరీ మూసేస్తూ మార్వా కిందపడివున్న ఎర్ర కాగితపు పొట్లం తీసుకుని చూసింది. ఆమె ఆరోగ్యానికి అంతులేదు. గత మంగళవారంనాడు అతడి కిచ్చిన మందుల పొట్లం అది. అందులో మరో మూడు చిన్నపొట్లాలూ అలాగే ఉన్నాయి. అంటే అతడు అసలు మందే వేసుకోలేదన్నమాట.

పదేళ్ల హోమియోపతి ప్రాక్టీసులో మొదటిసారిగా ఆమెలో అపనమ్మకం ప్రవేశిస్తుంది. ఈసారి ఒక్కొక్క పేషెంట్ చెప్పేది జాగ్రత్తగా గమనిస్తుంది. అందరి కథనంలోనూ ఓ పద్ధతి వుందని తెలుసుకుంటుంది. అందరూ, కూడ బలుక్కుని వచ్చినట్లుగా మొదట ఆమె యిచ్చిన హోమియోపతి మందుల గొప్పదనాన్ని ఆకాశాని కెత్తుతారు. ఆమెను పొగుడుతారు. అల్లోపతిని తిడతారు. చివరకి తాను పొగడ్తలకు సిగ్గుపడి 'ఇంక ఆపండి. పొడగ్తలు చాలు' అన్నప్పుడు వాళ్లు తమ ఆర్థిక కష్టాలు ఏకరువు పెడతారు. ఒకడికి సాగుచేసు కోవడాని కింత భూమి కావాలి. మరొకడికి వంటచెరకు కావాలి మరొకడికి మరోటి.

ఆమె గోడమీది పటాలవైపు సాలోచనగా చూస్తుంది. అనుభవైకవేద్యమైన సత్యం కొన్ని సార్లు వికృతంగానూ, బాధాకరంగానూ ఉంటుంది. దొంగవేషాలు వెయ్యడం మనిషి సహజలక్షణం. ■

**వేడుకలు-వ్రతాలు**

ఈ మాసం వ్రతం

## వావిలి లక్ష్మీవారం నోము కథ



దీనికి ఫలానా సమయంలో చేసుకోవాలనే నియమా లేవీ లేవు. తిథివారనక్షత్రాలు చూసుకునే పని లేదు. ఎప్పుడైనా ప్రారంభించొచ్చు. ఒక గురువారం ప్రారంభించి ఏడాది పాటు చేసుకోవాలి.

ఒక బ్రాహ్మణుని చివరి సంతానం కుమార్తె. యుక్తవయస్సు రాగానే వివాహం చేసి పంపించారు. పాపం, ఆమె కాపురానికి వెళ్లగానే అదేమి కర్మమో కానీ, వారి సిరిసంపదలన్నీ పోయి, దరిద్రంలో పడ్డారు. ఆమె ఇల్లు పక్కనే అయినా, తండ్రి తన ఇంట్లో జరిగే శుభకార్యాలకు అంతస్తును లెక్కించి కూతురిని పిలిచేవాడు కాదు. కడగొట్టు తమ్ముని పెండ్లికి కూడా పిలవక పోయినా, ఆమె పిల్లలు వచ్చి పెళ్లింట్లో పనులు చేయసాగారు. తాత వారిని కసిరి కొట్టాడు.

అదంతా చూసిన ఆ ఇంటి పెద్దకోడలు పెళ్లి వంటకని తెచ్చిన బియ్యంలో నుంచి అడ్డెడు తవ్వెడు బియ్యం తీసి, ఒక కొత్త చేటలో పోసింది. తరువాత కడగని బియ్యాన్ని కూడా అంతే తీసి, ఆ చేటలోనే పోసి, ఒక వావిలి కొమ్మను, కొత్త రవికెల గుడ్డను, దక్షిణతాంబూలాలనూ వుంచి, దాని మీద ఒక పాత చేటను మూసి వుంచింది. ఇంటి పక్కనున్న ఆడపడుచుకు ఆ చేటలను గోడ మీదుగా అందించింది. ఆ వాయనం తీసుకోగానే ఆమెకు సకలసౌభాగ్యాలూ కలిగాయి. శ్రీమంతు రాలైంది కనుక అందరూ ఆమెను గౌరవించి ఆదరించసాగారు. పెళ్లి సమయానికి సోదరులు ఆమెను పిలిచారు. ఆమెకూ అందరి సరసనా భోజనం వడ్డించారు. అప్పుడామె తన ఆభరణాలను తీసి పీట మీద పెట్టి, "ఆభరణాల్లారా! మీరేనండీ!" అని తిరిగి వెళ్లిపోసాగింది. దారిలో ఎదురుపడ్డ వారు ఎందుకు వెళ్లిపోతున్నావని అడిగితే, "వాళ్లు నా సంపదలు చూసే పిలిచారు కానీ ఆ ఇంటి ఆడపడుచుగా కాదు" అన్నది. అంత భాగ్యం ఉన్నట్లుండి ఎట్లా వచ్చిందని అడిగితే, తన పెద్దవదిన వావిలి గౌరి నోము నోచి వాయన మిచ్చిందనీ, అందుకే తనను లక్ష్మీదేవి వరించి వచ్చిందనీ చెప్పిందామె. అప్పుడందరూ దాని వివరాలు తెలుసుకుని తాము నోచుకుని సుఖంగా వున్నారు.

### ఉద్యాపన

మొదటి ఏడాది ప్రతి గురువారం కథ చెప్పుకుని అక్షతలు వేసుకోవాలి. రెండో ఏడు ఒక గురువారం కొత్త చేటలో అడ్డెడు తవ్వెడు కడిగిన బియ్యాన్నీ, అడ్డెడు తవ్వెడు కడగని బియ్యాన్నీ పోసి, వాటిలో ఒక వావిలి కొమ్మనూ, కొత్త రవికెల గుడ్డనూ, దక్షిణతాంబూలాలనూ వుంచి ఒక ముత్తయిదువకు గోడ మీది నుంచే వాయనం ఇవ్వాలి. కథలో లోపమున్నా వ్రతంలో లోపం వుండకూడదు.

రజని